# CLCI SUNDAY SCHOOL SONGS

# సి. యల్. సి. ఐ

# సండే స్కూలు పాటలు

CHURCH OF THE LUTHERAN CONFESSION OF INDIA

## 1. వందనాలు

పల్లవి: వందనాలు స్తుతులు చెల్లింతుము
ప్రభుయేసు నాథునికే స్తోత్రములు ॥వందనాలు॥

1. బాధలలో వేదనలో - అన్నింటిలోన ఎల్లప్పుడు
వందనాలు స్తుతులు చెల్లింతుము ॥వందనాలు॥

2. ఆనందములోన ఆశ్చర్యములోనా -అన్నిటిలోన ఎల్లప్పుడు
వందనాలు స్తుతులు చెల్లింతుము ॥వందనాలు॥

## 2. ప్రభుయేసుతో

పల్లవి: ప్రభుయేసులో కట్టేదను నాజీవితం చిరకాలము ॥2॥

1. ఆటంకాలు పెనుతుఫానులు - శోధనలు ఎన్ని వచ్చినా
యేసే నా గురిగా - కట్టుటకు పూనుకొందును. ॥ ప్రభు॥

2. ఇసుకపైన నా ఇంటిని నేను కట్టను
యేసు అను బండపై నే కట్టెదను
యేసే నా పునాదిగా కట్టుటకు పూనుకొందును ॥ ప్రభు ॥

## 3. జీవిత నావలో

పల్లవి: జీవితనావలో నేను సాగెదన్ - ప్రార్థించెదన్ నేను ప్రార్థించెదన్ ॥జీవిత॥

1. యోనా వలే నేను దారి తప్పిపోక - ప్రార్థించెదన్ -
ప్రార్థించెదన్ నేను ప్రార్థించెదన్ - యేసుకొరకు నే వెడలెదన్ ॥జీవిత॥

2. పేతురువలే నేను నీటిలోన మునగక - ప్రార్థించెదన్
ప్రార్థించెదన్ నేను ప్రార్థించెదన్ - యేసువైపు చూసి సాగెదన్ ॥జీవిత॥

3. యాకోబు వలే నేను మోసమును చేయక - ప్రార్థించెదన్
ప్రార్థించెదన్ నేను ప్రార్థించెదన్ - పట్టుదలతో పోరాడెదన్ ॥.జీవిత॥

## 4. నా చిన్ని దోనెలో

పల్లవి: నాచిన్నిదోనెలో నీవు ఉండగా - భయమేల నాకు ఓ నావికా

ఓ నావికా నా నాయకా ఓ నావికా నా నాయకా ॥ నా చిన్ని ॥

1. పెనుగాలులే వీచినా తుఫానులే రేగినా

పరుగెత్తను వెను దిరుగను - పయనించెదన్ నా యేసుతో ॥ నా చిన్ని ॥

2. అద్ధరికి చేరేవరకు విశ్వాసముతో సాగెదన్

ప్రణుతింతును ప్రకటింతును - ప్రభుచేసినా ప్రతి మేలుకై ॥నా చిన్ని॥

## 5. ఈ మంచివేళాలో

పల్లవి: ఈ మంచివేళాలో - చిన్న పిల్లలము మేము

యేసయ్య నిను చేరి - ప్రార్థించుచున్నాము

మాట్లాడు మాతో స్వామి నీ ఆత్మద్వారానే

మా రక్షకునిగా యెరుగా మాకిమ్ము నీ కృపను ॥ఈ మంచి॥

## 6.హోసన్నా--హోసన్నా

పల్లవి: హోసన్నా .... హోసన్నా ..... హోసన్నా మహోన్నతుడు

దేవా నీ నామము ఉన్నత నామము

కృతజ్ఞత స్తుతులు నీకే హోసన్నా ప్రభువునకే ॥ హోసన్నా॥

## 7.దు:ఖము ఉండదు

పల్లవి: దు:ఖము ఉండదు నా తండ్రి ఇంటిలో

నా తండ్రి ఇంటిలో నా తండ్రి ఇంటిలో

దు:ఖము ఉండదు నాతండ్రి ఇంటిలో

నిత్యమానంద మానందమే ॥ దు:ఖము ॥



## 8. కీర్తి ..... కీర్తి

పల్లవి: కీర్తి.........కీర్తి.........కీర్తి..........రారాజుకే

దేవా నీనామము - ఉన్నతనామము

కృతజ్ఞత స్తుతులు నీకే ప్రభావము రారాజుకే ॥ కీర్తి ॥

## 9. నీ ప్రేమ....నీ శక్తి

పల్లవి: నీ ప్రేమ నీ శక్తి నింపుము నాలోన- అరాధింతు నా మనస్సంతటితోను

ఆరాధింతు నా బలమంతటితోనూ - ఆరాధింతు నా హృదయమంతటితోనూ

యేసు నీవే నా ప్రభు నీవే ॥ నీ ప్రేమ ॥

## 10. నిన్నే ప్రేమింతును

పల్లవి: నిన్నే ప్రేమింతును ॥ 3 ॥

నే వెనుదిరుగ - నీ సన్నిధిలో మోకరించి

నీ మార్గములో సాగెద

నీరసించక సాగెద - నే వెనుదిరుగ ॥నిన్నే॥

## 11. WHAT A MIGHTY

**What a mighty God We serve (3)**

1. **Let us go and praise the Lord**
2. **Let us save and praise the Lord**
3. **Let us claps and praise the Lord**
4. **Let us dance and praise the Lord**
5. **Let us sit and praise the Lord**
6. **Let us stand and praise the Lord**

## 12. TELEPHONE TO JESUS

**Telephone to Jesus (2 )**
**Telephone to Jesus everyday HELLO**
**I want to speak to Jesus ( 2 )**
**I want to speak to Jesus everyday HELLO**

## 13. బలమిచ్చు

పల్లవి: బలమిచ్చు వానిబట్టి సమస్తం చేయగలం -మాకు
బలమిచ్చు వానిబట్టి సమస్తం చేయగలం ॥బలమిచ్చు॥
హల్లేలూయా హల్లేలూయా మరనాధ ఆమేన్ ॥బలమిచ్చు॥

1. శక్తినిచ్చు వాని బట్టి సమస్తం చేయగలం, మాకు ॥బలమిచ్చు॥
2. కృపనిచ్చు వాని బట్టి సమస్తం చేయగలం, మాకు ॥బలమిచ్చు॥
3. ప్రేమనిచ్చు వాని బట్టి సమస్తం చేయగలం, మాకు ॥బలమిచ్చు॥
4. జయించు వాని బట్టి సమస్తం చేయగలం, మాకు ॥బలమిచ్చు॥
5. నీతినిచ్చు వాని బట్టి సమస్తం చేయగలం, మాకు ॥బలమిచ్చు॥

## 14. పఠింప శ్రేష్ట గ్రంధము

పల్లవి: పఠింప శ్రేష్ట గ్రంధంబు బైబిల్ (2)
అనుదినం పఠించిన ప్రేమతోడ నడపును
ఓ పఠింప శ్రేష్ట గ్రంధంబు బైబిల్

**The best book to read is the Bible (2)**
**If you read everyday -**
**It will help you on your day**
**Oh! The best book to read is the Bible**



## 15. ఐదు రొట్టెలు

పల్లవి: ఐదు రొట్టెలు రెండు చేపలు - ఐదువేలకు పంచిపెట్టెన్
పంక్తి పంక్తికి కూర్చుండా - పంచిపెట్టిరి ప్రజలందరికి
పన్నెండు గంపలు మిగిలేను - యేసుకు మహిమా కలిగేను ॥ఐదు॥

## 16. నా కొక తెల్లంగి

1. నాకొక తెల్లంగి నీకొక తెల్లంగి - దైవ పిల్లలకు తెల్లంగి
నేను మోక్షం చేరెద తెల్లంగి ధరించుకొని
చుట్టూ చుట్టూ తిరిగి వచ్చెదన్
మోక్షంలో మోక్షంతో నేను మోక్షం చేరగా తెల్లంగి ధరించుకొని
చుట్టూ చుట్టూ తిరిగి వచ్చెదన్

2. నాకొక వాయిద్యం నీకొక వాయిద్యం- దైవపిల్లలకు వాయిద్యం
నేను మోక్షం చేరెద వాయిద్యం వాయించుకొంటూ
చుట్టూ చుట్టూ తిరిగి వచ్చెదన్
మోక్షంలో మోక్షంతో నేను మోక్షం చేరగా వాయిద్యం వాయించుకొంటూ
చుట్టూ చుట్టూ తిరిగి వచ్చెదన్

3. నాకొక జైధ్వజం నీకొక జైధ్వజం - దైవపిల్లలకు జైధ్వజం
నేను మోక్షం చేరెద జైధ్వజం పైకెత్తుకొని
చుట్టూ చుట్టూ తిరిగి వచ్చెదన్
మోక్షంలో మోక్షంతో నేను మోక్షం చేరగా జైధ్వజం పైకెత్తుకొని
చుట్టూ చుట్టూ తిరిగి వచ్చెదన్

## 17. మిల మిల మెరిసే

పల్లవి: మిల మిల మెరిసే ఆకాశంలో జ్యోతులు
ఎవ్వరనేకులను యేసువైపు త్రిప్పెదరో
వారే ఆ చుక్కలు - వారే ఆ జ్యోతులు ॥మిల మిల॥
మిల మిల మెరిసే ఆకాశంలో జ్యోతులు
మేము అనేకులను యేసువైపు త్రిప్పెదము
మేమే ఆ చుక్కలు - మేమే ఆ జ్యోతులు ॥మిల మిల॥

## 18. చిన్ని చిన్ని పిల్లలము

పల్లవి: చిన్నిచిన్ని పిల్లలము యేసయ్యా -లోబడుట మాకు నేర్పయ్యా
యేసయ్యా మా యేసయ్యా - లోబడుట మాకు నేర్పయ్యా ॥చిన్ని॥

1. ధనవంతుడు ఒకడు మనసున గర్వించి
ఆరాత్రే తన ప్రాణమును కోల్పోయె
యేసయ్యా మా యేసయ్యా -ధనవంతునివంటి మనసు మా కొద్దయా॥చిన్ని॥

2. నీకు ఉన్న మంచి మనసు ఇవ్వయ్యా
మా చిన్న వయస్సు మాకు నేర్పయ్యా
యేసయ్యా మా యేసయ్యా - నీ మంచి మనసే మాకు చాలయ్యా ॥చిన్ని॥

## 19. JESUS LOVES ME

**Jesus loves me this I know**
**for the Bible tells me so**
**little ones to Him belong**
**we are weak but He is strong**
**Yes, Jesus loves me - Yes, Jesus loves me**
**Yes, Jesus loves me**
**the Bible tells me so**



## 20. తేనెటీగవలే

పల్లవి: తేనెటీగవలే దేవుని తోటలో
ఎగిరి ఎగిరి ఎగిరి ఎగిరి తిరుగుచూ
దేవుని వాక్యమనే ఒక్కొక్క పూవ్వులో
తేనె పీల్చి పీల్చి సంతసించుదాం
యేసు ఉత్తముడు రుచించి పాడుదాం
యేసు బలవంతుడు హర్షించి పాడుదాం
ల..ల............ల...ల...............ల......ల.........

## 21. చిన్నారులం....

పల్లవి: చిన్నారులం... యేసుని బాలలం....మేము
చిరునవ్వు చిందించెదం ॥చిన్నారులం।

1. యేసే మార్గం యేసే సత్యం యేసునందే నిత్యజీవం ॥చిన్నారులం।
2. నాపాపము తొలగించెను తన ప్రేమ చూపించెను ॥చిన్నారులం।
3. స్తుతియించెద - కీర్తించెద - యేసునామం ఘనపరచెద ॥చిన్నారులం।

## 22. సంసోనంటే

పల్లవి: సంసోనంటే ఎవడురా భలే భలే వీరుడురా ॥సంసోనంటే॥

1. అడవిలోన ఉన్నది చాలా పెద్ద సింహము
గాండ్రు గాండ్రు నరచగా సంసోన్ పట్టి చీల్చెను ॥సంసోనంటే॥

2. గాడిద దవడ ఎముక తెచ్చి ఫిలిష్తీయులన్ బాదెను
కుయ్యో మొయ్యో మనచునూ - వెయ్యిమంది చచ్చిరి ॥సంసోనంటే॥

## 23. జయమని

పల్లవి: జయమని జయజయమని మేమంతా పాడెదము
జయమని జయజయమని ప్రతిరోజు పాడెదము
జయమని జయజయమని ఎల్లప్పుడు పాడెదము
జయజయమని మేమంతా కలసి రోజూ పాడెదము ॥జయమని॥

1. ఆత్మను తన ఆత్మను మన యేసు పంపెను (2)
ఆ శక్తిని పొంది పరిశుద్ధులుగా జయ వీరులమౌదాము
॥జయమని॥

2. దేవుడు మనకుండగా భయమేమిలేదింకా (2)
సైతాను శక్తి శోధనలను ధైర్యముగా గెలిచెదము
॥జయమని॥

## 24. రైలు బండి

పల్లవి: కూ........కూ...........కూ...........కూ

1. రైలుబండి రైలు ఛుక్ బుక్ ఛుక్ బుక్ రైలు
యేసే నా డ్రైవర్ ఆయనే నా మాస్టర్
ఆ రైలులో కూర్చుంటే భయమేమిలేదు ॥కూ...కూ...॥

2. రైలుబండి రైలు ఛుక్ బుక్ ఛుక్ బుక్ రైలు
యేసే నా డ్రైవర్ ఆయనే నా మాస్టర్
ఆ రైలులో కూర్చుంటే యాక్సిడెంట్ లేదు ॥కూ....కూ....॥



## 25. దేవుని మేము

1 దేవుని మేము స్తుతించెదము - యేసుని కొరకై జీవించెదము
ఆయన వాక్యము ధ్యానించుచూ- సమయము గడిపెదము

2. తగ్గింపుతో మేము నేర్చెదము - ఉపకారమునే చూపెదము
విధేయత కలిగి బ్రతికెదము - ప్రేమను చాటెదము

## 26. విడువకు...విడువకు

1. ఆహోహో....... ఆహోహో.........ఆహోహోహో........
విడువకు విడువకు విడువకుము
దేవుని వాక్యము చదువుకొని అలాగే సాగవలే

2. వినాలి వినాలి మనమంతా
యేసుని మాటలు వినవలెను
విధేయులుముగా బ్రతకాలి లోకములన్ని గెలవాలి
లలలా.......లలలా.......లలలా.......లలలా.......

## 27 . In His Time

**1. In His time - In His time**
**He makes all things beautiful - In His time**
**Lord please show me everyday**
**As you teaching me your way**
**That you do just what you say**

**2. In Your time - In Your time**
**You makes all things beautiful - In Your time**
**Lord my life to you I bring**
**May each song I have to sing**
**Be to you a lovely thing - In your time**

## 28. కన్న తల్లి ప్రేమ

పల్లవి: కన్నతల్లి ప్రేమకన్నా - నా యేసు ప్రేమమిన్న
హల్లేలూయా........ హల్లేలూయా...... (2) ॥కన్న తల్లి॥

1. చేయిపట్టి నడుపును - శిఖరముపై నిలుపును
కన్నతల్లి చేర్చునట్లు - నను చేర్చును ప్రియుడు ॥కన్న తల్లి॥

2. చేయి విడువడు ఎన్నడు - ఎడబాయడు ఎప్పుడు
కన్నతల్లి చేర్చునట్లు - నను చేర్చును ప్రియుడు ॥కన్న తల్లి॥

3. కౌగిటిలో హత్తుకొనున్ - నను చేర్చును ప్రియుడు
కన్నతల్లి చేర్చునట్లు - నను చేర్చును ప్రియుడు ॥కన్న తల్లి॥

## 29. తమ్ముు విను .... చెల్లి విను....

తమ్ముు విను చెల్లి విను దేవుని హెచ్చరిక గమనించు
సంఖ్యా కాండము ముప్పై రెండు ఇరువది మూడు
వచనమిను మీ పాపము మిమ్ములను
వెంటాడి తరిమి పట్టుకొనున్ - మీ హృదిలో
యేసున్నచో పాపము మిమ్మల్ని వెంటాడదు.

## 30. కోడి తన పిల్లలను......

కోడి తన పిల్లలను దరి చేర్చునట్లు.....(2)
పిలచుచున్నాడు నీకు జీవమిచ్చిన ఆ యేసు
సాకులేమి చెప్పక వడిగా పరుగెడు....
సిలువ చెంతనే నీకు రక్షణ నిచ్చును
దినము ప్రార్ధించుచు వేద వాక్యం పాటించు
తప్పక యేసునాధని రెక్కల క్రింద నుందువు.... ॥ కోడి తన ॥



## 30. మనుజుల పట్టు జాలరులుగ

పల్లవి: మనుజుల పట్టు జాలరులుగా - జాలరులుగా - జాలరులుగా
మనుజుల పట్టు జాలరులుగా - మిమ్ము చేసెదన్
వెంటవచ్చెదన్ - వెంటవచ్చెదన్
మనుజుల పట్టు జాలరులుగా - మిమ్ము చేసెదన్ ॥మనుజుల॥

## 31. సంతోషమైన.... ఆత్మ

సంతోషమైన -ఆత్మ నాకున్నది - నాకున్నది - నాకున్నది
సంతోషమైన -ఆత్మ నాకున్నది - స్తోత్రము యేసునకు ॥సంతోష॥

## 32. పాలస్తీన పిల్లలము

పల్లవి పాలస్తీనా పిల్లలము - మేము పాలస్తీనా మా దేశం
పాపుల రక్షకుడేసు క్రీస్తు పుట్టిన దేశం మాదేశం ॥పాలస్తీనా ॥

1. గొర్రెలు మాకు ఎన్నో కలవు - కలవు కంచర గాడిదలు
ఒంటెల మీద ప్రయాణము - ఉల్లాసముగా చేసెదము ॥పాలస్తీనా॥

2. కొండలలోను గుట్టలలోను - పచ్చని పైరుల పంటలలోను
ఎల్లప్పుడు ప్రవహించే యోర్దాను - కన్నుల పండుగ చేసెదము ॥పాలస్తీనా॥

3. తళ తళ మెరిసే ద్రాక్షాపండ్లు - తొట్టెలో వేసి త్రింగెదము
తియ్యని ద్రాక్షారసమును తీసి - విందులలోనా త్రాగెదము ॥పాలస్తీనా॥

## 33. చేతులు కట్టుకుందాము....

చేతులు కట్టుకుందాము - మాట్లాడకుండా ఉందాము
భక్తితో కూర్చుందాము - యేసుని సంధిస్తాం...... ॥ చేతులు ॥

## 31. మనుజుల పట్టు జాలరులుగ

పల్లవి: మనుజుల పట్టు జాలరులుగా - జాలరులుగా - జాలరులుగా
మనుజుల పట్టు జాలరులుగా - మిమ్ము చేసెదన్
వెంటవచ్చెదన్ - వెంటవచ్చెదన్
మనుజుల పట్టు జాలరులుగా - మిమ్ము చేసెదన్ ॥మనుజుల॥

## 32. సంతోషమైన.... ఆత్మ

సంతోషమైన -ఆత్మ నాకున్నది - నాకున్నది - నాకున్నది
సంతోషమైన -ఆత్మ నాకున్నది - స్తోత్రము యేసునకు ॥సంతోష॥

## 33. పాలస్తీన పిల్లలము

పల్లవి పాలస్తీనా పిల్లలము - మేము పాలస్తీనా మా దేశం
పాపుల రక్షకుడేసు క్రీస్తు పుట్టిన దేశం మాదేశం ॥పాలస్తీనా ॥

1. గొర్రెలు మాకు ఎన్నో కలవు - కలవు కంచర గాడిదలు
ఒంటెల మీద ప్రయాణము - ఉల్లాసముగా చేసెదము ॥పాలస్తీనా॥
2. కొండలలోను గుట్టలలోను - పచ్చని పైరుల పంటలలోను
ఎల్లప్పుడు ప్రవహించే యొర్దాను - కన్నుల పండుగ చేసెదము ॥పాలస్తీనా॥
3. తళ తళ మెరిసే ద్రాక్షాపండ్లు - తొట్టెలో వేసి త్రొక్కెదము
తియ్యని ద్రాక్షారసమును తీసి - విందులలోనా త్రాగెదము ॥పాలస్తీనా॥

## 34. చేతులు కట్టుకుందాము....

చేతులు కట్టుకుందాము - మాట్లాడకుండా ఉందాము
భక్తితో కూర్చుందాము - యేసుని సంధిస్తాం...... ॥ చేతులు ॥



## 35. చిన్న గొర్రె పిల్లను......

పల్లవి: చిన్న గొర్రెపిల్లను నేను యేసయ్యా -మెల్ల మెల్లగా నడుపుము యేసయ్యా
యేసయ్యా ...(3) - హల్లెలూయా......(3) ॥చిన్న గొర్రె ॥

1. శాంతి జలములందు పచ్చగడ్డిలో - కాంతిబాటలో నడుపు యేసయ్యా
యేసయ్యా ...(3) - హల్లెలూయా......(3) ॥చిన్న గొర్రె ॥
2. అంధకార లోయలో అండగా - ఉండుగాకా నీ సిలువ యేసయ్యా
యేసయ్యా ...(3) - హల్లెలూయా......(3) ॥చిన్న గొర్రె ॥
3. అంటు నాతలను ఆత్మనూనెతో - ఇంట బయట నీసాక్షి నౌదును
యేసయ్యా ...(3) - హల్లెలూయా......(3) ॥చిన్న గొర్రె ॥
4. ఐదు రొట్టెలు రెండు చేపలు - ఐదువేలమందికి పంచగా
యేసయ్యా ...(3) - హల్లెలూయా......(3) ॥చిన్న గొర్రె ॥
5. ఒక్కటే ఆశకలదు యేసయ్యా - చక్కనైన నీ ఇల్లు చేరేదా
యేసయ్యా ...(3) - హల్లెలూయా......(3) ॥చిన్న గొర్రె ॥

## 36. రారండీ చిన్న పిల్లలారా.....

1. రారండీ చిన్న పిల్లలారా - మన ప్రియ యేసుతో మాట్లాడను

పల్లవి: కలసిరండీ కలసిరండీ - మన ప్రియ యేసుతో మాట్లాడను

2. ప్రేమతో యేసు పిలచుచుండ-వాయిద్యములతో పాడుచు వెళ్ళెదం ॥కలసి॥
3. బైబిలు యేసునకు ప్రియము - బాగుగా దానిని వినెదము ॥కలసి॥
4. యేసెన్నడూ కలహించలేదు - మనమవ్వేరితో కలహించరాదు ॥కలసి॥
5. అన్న వస్త్రములను మాత పిత - సోదరి సోదరుల నిచ్చున్ ॥కలసి॥
6. ప్రియ యేసు తెచ్చెను మనకొరకు - చూడుము ఎన్నో దీవినలను ॥కలసి॥

## 37. హేల్లేలూయా - స్తోత్రము

పల్లవి: హల్లెలూయా హల్లెలూయా స్తోత్రము

హల్లెలూయా హల్లెలూయా స్తోత్రము

1. సూర్యునిలో చంద్రునిలో - తారలలో ఆకాశములో

మహిమ మహిమ ఆ యేసుదే - వెలుగు వెలుగు ఆ యేసుదే ॥హల్లెలూయా॥

2. కొండలలో లోయలలో - జీవులలో ఆ జలములలో

మహిమ మహిమ ఆ యేసుదే - వెలుగు వెలుగు ఆ యేసుదే ॥హల్లెలూయా॥

## 38. యేసయ్యా - బంగారు యేసయ్యా

పల్లవి: యేసయ్యా బంగారు యేసయ్యా (2)

మా ఇంటి వెలుగై - మా కంటి వెలుగై

మము నడిపించు భారము నీదయ్యా ॥యేసయ్యా॥

1. ఎడబాయని నీ కృపలో - నడిపించినావా నా దేవా (2)

మా తోడు నీడవై - మా అండ దండగా

మము నడిపించు భారము నీదయ్యా ॥యేసయ్యా॥

2 నా తల్లి తండ్రివి నీవేనయ్యా - నా పెన్నిధి నీవయ్యా (2)

మా తోడు నీడవై -మా అండ దండగా

మము నడిపించు భారము నీదయ్యా ॥యేసయ్యా॥

## 39. దావీదు వలెనే..

పల్లవి: దావీదు వలెనే నాట్యమాడి - తండ్రిని స్తుతించెదము(2)

యేసయ్యా.. స్తోత్రముల్ - యేసయ్యా..స్తోత్రముల్ ॥ దావీదు ॥

1. తంబురతోను సితారతోను - తండ్రిని స్తుతించెదము (2) ॥యేసయ్యా ॥

2. కష్టము కలిగిన నష్టము కలిగిన - తండ్రిని స్తుతించెదము (2) ॥యేసయ్యా ॥

3. పరిశుద్ధ రక్తముతో పాపము కడిగిన - తండ్రిని స్తుతించెదము (2)॥యేసయ్యా ॥

4. క్రీస్తుతో నన్ను ఫలింపజేసిన - తండ్రిని స్తుతించెదము (2) ॥యేసయ్యా ॥



## 40. ఆశ్చర్యమైన ప్రేమ.....

పల్లవి: ఆశ్చర్యమైన ప్రేమ - కల్వరిలోని ప్రేమ

మరణముకంటే బలమైన ప్రేమ - నన్ను జయించే నీ ప్రేమ ॥ఆశ్చర్య ॥

1. పరమును వీడిన ప్రేమ, ధరలో - పాపిని వెదకిన ప్రేమ

నన్ను కరుణించీ, ఆదరించీ - సేదదీర్చీ, నిత్యజీవమిచ్చే ॥ఆశ్చర్య॥

2. పావన యేసుని ప్రేమ, సిలువలో - పాపిని మోసిన ప్రేమ

నాకై మరిణించీ, జీవమిచ్చి - జయమిచ్చీ, తన మహిమనిచ్చే ॥ ఆశ్చర్య॥

3. నాస్థితి జూసిన ప్రేమ, నాపై - జాలిని చూపిన ప్రేమ

నాకై పరుగెత్తి, కౌగలించి - ముద్దాడి కన్నీటిని తుడిచి ॥ఆశ్చర్య॥

4. శ్రమను సహించిన ప్రేమ, నాకై - శాపము నోర్చిన ప్రేమ

విడనాడనీ, ప్రేమది - ఎన్నడూ ఎడబాయదు ॥ఆశ్చర్య॥

## 41. మా ఇంటి పేరు .....

పల్లవి: మాఇంటి పేరు పశువుల పాక - ప్రక్కింటి పేరు ఒలీవల తోట

ఎదురింటి పేరు కల్వరికొండ - మావాడ పేరు సీయోనుకోట

॥మాఇంటి॥

1. మా తండ్రి యేసు పశువుల పాకలో - తనను తాను చూడు తగ్గించుకొనెను

కుమారుడు క్రీస్తు ఒలీవల తోటలో - మోకాళ్ళు కన్నీళ్ళు ప్రార్థించెచూడు

॥మాఇంటి॥

2. మాఆత్మ దేవుడు కల్వరి కొండపై - పరిపూర్ణ యర్పణ చేసెను చూడు

తగ్గింపు ప్రార్థన సమర్పణలో - మార్గము సత్యము జీవము చూడు

॥మాఇంటి॥

## 42. జీవ నదిని.....

పల్లవి: జీవనదిని - నా హృదయములో ప్రవహింపజేయుమయా ॥జీవనది॥

1. ఆత్మీయ వరములతో - నన్ను అభిషేకం చేయుమయా (2) ॥జీవనది॥
2. ఎండిన ఎముకలన్నియూ - నాలో జీవింపజేయుమయా (2) ॥జీవనది॥
3. బలహీన సమయములో - నీ బలము ప్రసాదించుము (2) ॥జీవనది॥
4. హల్లేలూయా ఆమేన్ - హల్లేలూయా ఆమేన్ (2) ॥జీవనది॥

## 43. నాకై నాయేసు కట్టేను.....

పల్లవి: నాకై నాయేసు కట్టేను - సుందరము బంగారిల్లు
కన్నీరును కలతలులేవు - యుగ యుగములు పరమానందం
ఆ...... ఆ....... ఆ....... ఆ....... ॥ నాకై ॥

1. సూర్యచంద్రులుండరు - రాత్రింబవళందుండదు
ప్రభుయేసే ప్రకాశించు - ఆ వెలుగులలోనే నడచెదను
ఆ...... ఆ....... ఆ....... ఆ....... ॥ నాకై ॥

2. జీవా వృక్షమందుండు - జీవా మకుటమందుండు
ఆకలి లేదు దాహము లేదు - తిని త్రాగుట యందుండదు
ఆ...... ఆ....... ఆ....... ఆ....... ॥ నాకై ॥